RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం 30 సెప్టెంబర్2024

Digital Edition

# ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లు కూల్చడమా?

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో హైడ్రా పాపం కాంగ్రెసుతప్పకుండా తగులుతుందన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లు కూల్చడమా? అంటూ ప్రశ్నించారు. అలాగే, ప్రభుత్వం ఇప్పుడికైనా హైడ్రాపై సమీక్ష చేయాలన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి రాగానే హైడ్రాపై బీజేపీ కార్యాచరణ ప్రకటిస్తాం. పేదలకు బీజేపీ అండగా ఉంటుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం. బుల్డోజర్లు ముందుగా మామీద నుండి వెళ్లాలి. అప్పుడే పేదల ఇళ్ల వద్దకు బుల్డోజర్లు వెళ్తాయి. తెలంగాణలో హైడ్రా పాపం కాంగ్రెస్కు తగులుతుంది. ఎన్ని ఇబ్బందులు తలెత్తిన అధికారులతో మీడియా సమావేశం పెట్టి తప్పును కప్పి పుచ్చుకుంటున్నారు. ఇందిరా రాజ్యం అంటే పేదల ఇళ్ళు కూల్చడమా?. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తోంది. భూమి పట్టాలు, లింకు డాక్యుమెంట్స్, గ్రామా పంచాయితీ అనుమతి ఉన్న వారి ఇళ్లను కూడా కూల్చివేస్తున్నారు. అందులో ఉన్న వాళ్లంతా పేదలే. హైడ్రా వల్ల ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతింది. ఇప్పటికైనా హైద ప్రభుత్వం సమీక్ష చేయాలి' అంటూ కామెంట్స్ చేశారు.ప్రభుత్వం సమీక్ష చేయాలి' అంటూ కామెంట్స్ చేశారు.మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయలేక పిల్లి గంతులు వేస్తున్నారు. బ్యాంకులు 73 లక్షల మందికి రుణాలు ఇచ్చామని చెబుతున్నారు.. 48 లక్షల మందికి అని రేవంత్ రెడ్డి చెప్పారు. 35 నుంచి 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. మేడ్చల్లో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు బీజేపీ దీక్ష చేపట్టింది. అప్పులపాలై రుణమాఫీ కానీ రైతులందరూ రైతు దీక్షకు హాజరై విజయవంతం చేయాలి. రైతు బంధు, రైతు బీమా, రైతు బోనస్ వస్తాయనే నమ్మకం లేకుండా పోయింది.మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయలేక పిల్లి గంతులు వేస్తున్నారు. బ్యాంకులు 73 లక్షల మందికి రుణాలు ఇచ్చామని చెబుతున్నారు.. 48 లక్షల మందికి అని రేవంత్ రెడ్డి చెప్పారు. 35 నుంచి 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. మేడ్చల్లో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు బీజేపీ దీక్ష చేపట్టింది. అప్పులపాలై రుణమాఫీ కానీ రైతులందరూ రైతు దీక్షకు హాజరై విజయవంతం చేయాలి. రైతు బంధు, రైతు బీమా, రైతు బోనస్ వస్తాయనే నమ్మకం లేకుండా పోయింది. రేవంత్ వాలకం చూస్తుంటే ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదు. రేవంత్ రెడ్డి మెడలు వంచడానికి కలిసికట్టుగా పోరాటం చేద్దాం అన్నారు.

# బావమరిదికి అమృతం పేదలకు విషమా...


**మన సాక్షి గొంతుక డెస్క్**



హైదరాబాద్:'బావమరిదితో లీగల్ నోటీసు పంపితే నీ అక్రమదందాల గురించి మాట్లాడుదు బంద్చేస్తాఅనుకుంటున్నావా?'అని సీఎం రేవంత్రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఆదివారం(సెప్టెంబర్29) ఎక్స్ (ట్విటర్)లో ఒక పోస్టు చేశారు.'ఆదర్శ్ కుంభకోణంలో మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్లా నువ్వు దొరికావు. నీ రాజీనామా తప్పదు. బావమరిదికి అమృతం పంచి, పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోం. సీఎం ఆధ్వర్యంలో ఉన్న శాఖలోనే ఆయన బావమరిది శోద కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7,11,13ని సీఎం ఉల్లంఘించారు.శోద కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్లు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ. ఈ కుంభకోణంలో ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది'అని కేటీఆర్ ట్వీట్లో పేర్కొన్నారు.

# టీటీడీ ఈవో ది ఒక మాట సీఎం ది ఇంకో మాట

**మన సాక్షి గొంతుక డెస్క్**



సత్యమేవ జయతే అంటూ వైఎస్సార్సీపీఅధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ట్వీట్ చేశారు. లడ్డూ ప్రసాదంపై మాట మార్చిన ఈవో, చంద్రబాబుపై ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ వీడియోలు పోస్ట్ చేశారు. దీని అర్థం ఏంటి చంద్రబాబు? దీని కన్నా వేరే సాక్ష్యం కావాలా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.సెప్టెంబర్ 18వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.తిరుమల లడ్డూలో యానిమల్ ఫ్యాట్ కలిసిందంటూ కొత్త వివాదానికి తెరలేపారు. “భక్తులకు పెట్టే ప్రసాదం అపవిత్రం చేసే విధంగా ఉంది, ఓసారి బాధేస్తుంది నాసిరకమైన ఇంగ్రిడియంట్స్ కాకుండా యానిమల్ ఫ్యాట్ కూడా వాడారు”అని చంద్రబాబు అసత్యాలు వల్లివేశారు.లసెప్టెంబర్ 22వ తేదీన చంద్రబాబు మరోసారి మాట్లాడుతూ.. తిరుమలకు నాలుగు నెయ్యి ట్యాంకర్లు వచ్చాయని, దానిని వాడారని చంద్రబాబు మళ్లీ అబద్ధాలను నిజం చేసే ప్రయత్నం చేశారు.టీటీడీ ఈవో శ్యామలరావు ఆ ట్యాంకర్లను వాడలేదని, వెనక్కి పంపామని చెబితే, ఏకంగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు.. ఆ నెయ్యి వాడారంటూ అసత్యపు ప్రచారానికి దిగారు. ఇదే విషయాన్ని వైఎస్ జగన్ 'ఎక్స్' వేదికగా వీడియోలు పోస్ట్ చేసి చంద్రబాబు అసత్యపు ప్రచారాన్ని మరోసారి ఎండగట్టే యత్నం చేశారు.

# మహిళల ఆరోగ్యం కోసం మరిన్ని ఆసుపత్రులు

**మన సాక్షి గొంతుక డెస్క్**




మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహనా కల్పించేందుకు ఏర్పాటు చేసిన 'పింక్ పవర్ రన్–2024'కార్యక్రమానికి సీఎం రేవంత్ చీఫ్ గెస్టుగా హాజరయ్యారులఅనంతరం బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహనా రన్లో గెలిచిన పలువురికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం కూడా అదే నమ్ముతున్నదని చెప్పారు.ఉమెన్ హెల్త్ కేర్ను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైద్య రంగ అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున్నామన్నారు. మహిళల ఆరోగ్యం కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం మనమంతా కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డి ఇల్లు కుంటలోనే ఉంది.

**మన సాక్షి గొంతుక డెస్క్**



రేవంత్ రెడ్డి ఇల్లు కుంటలోనే ఉంది..దాన్ని కూల్చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. రేవంత్ రెడ్డి సుద్దపూస లెక్కమాట్లాడుతున్నాడ.కొడంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కుంటలో ఉందని బాంబ్ పేల్చారు. సర్వే నంబర్ 1138 రెడ్డికుంటలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ఉందన్నారు. అతని తమ్ముడి ఇల్లు ఎఫ్ టి ఎల్ లో ఉంది వాటిని కూల్చింది ముందు అంటూ డిమాండ్ చేసారు హరీశ్.హైదరాబాద్ హైదర్షికోట్లో మూసీ, హైడ్రా బాధితుల ఇండ్లను ఎమ్మెల్యేలు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ, ముందు మీ ఇండ్లు కూల్చుకోండి తర్వాత పేద ప్రజల దగ్గరికి రండి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు .మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయమా?? అంటూ ఆగ్రహించారు. మూసి ప్రాంతంలో కూల్చివేతలు జరగకుండా మేము అడ్డం కూర్చుంటామని హెచ్చరించారు. కూల్చాలంటే మా మీద నుంచి వెళ్ళాలనీ హైడ్రా పుణ్యమాని ముగ్గురు ఆత్మహత్య కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసే పనులకు హస్తం గుర్తు తీసేసి బుల్డోజర్ గుర్తు పెట్టుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు

# ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీ

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు.రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ' అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు.

# మీకు పదవులు ఇస్తేనే బీసీలకు న్యాయం జరిగినట్లా..

## డిసిసి అధ్యక్షుడిపై వాక్యాలు ఖండిస్తున్నాం



**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా కేంద్రంలో నిన్నటి రోజున మీడియా సమావేశం ఏర్పాటు చేసి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచరాములు, జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాట్లాడినటువంటి మీడియా సమావేశం గురించి బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూకల బల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది .సమావేశంలో పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ అధ్యక్షులు మాట్లాడుతూ నిన్నటి రోజున కంచా రాములు మాట్లాడినటువంటి విషయాలను ఖండించడం జరిగినది ఒక కంచరాములకే పదవులు ఇస్తేనే బీసీలకు న్యాయం చేసినట్టు మాట్లాడడం కరెక్ట్ కాదని , మీ వ్యక్తిగత అవసరాలకే బీసీలను వాడుకుంటున్నారని ఇంకా ఎంతో మంది బీసీలను ప్రతాపరెడ్డి ఆదరిస్తూ అత్యున్నత పదవులు ఇస్తూ బీసీలను గౌరవిస్తున్నటువంటి వ్యక్తి ప్రతాపరెడ్డి ని అలాంటి మంచి వ్యక్తిపై మీరు చేసినటువంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని. ఇప్పటికైనా మీరు ఆత్మ పరిశీలన చేసుకొని, ఎవరైనా పార్టీ అధ్యక్షుని గౌరవించాలని, మీరు చేసిన తప్పిదాలను ఒప్పుకొని , పార్టీ అధ్యక్షులకు లోబడి పార్టీ ఎదుగుదలకు సహకరించాలి తప్ప లేదంటే మీరు బీసీ ముసుగులో చేస్తున్న మోసాలను బయటపెడుతూ అదే బీసీల మైన మేమంతా కలిసి మిమ్మల్ని జనగామ కేంద్రం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించడం జరిగినది, అదేవిధంగా కష్టకాలంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఈరోజు జనగామ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలము అని చెప్పుకునే స్థితికి తీసుకొచ్చినటువంటి ప్రతాపరెడ్డి పై ఇంకోసారి మీరు ఇలాంటి తప్పుడు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడితే పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే మిమ్మల్ని జనగామ కేంద్రం నుంచి తరిమికొడతాం అని ఈ మీడియా సమావేశం ద్వారా హెచ్చరించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో బచ్చన్నపేట మండలంలో గల వివిధ గ్రామాల అధ్యక్షులుగణపురం నగేష్ బాలేని రమేష్ పిట్టల నర్సిములు , మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవధూత శ్రీనివాస్ రాగిరి సత్యనారాయణ పెనుమెల్లి వెంకటేష్ నేరెల్లి రాజయ్య ఎద్దు హరీష్ ఆరేళ్ల భాస్కర్ అరుకలా శ్రీనివాస్ సందెల రాములు వేముల భద్రయ్య, పిట్టల రాములు నీల జంపయ్య తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైతు రణ భేరి

## అక్టోబర్ 4వ తేది నా ఛలో జగిత్యాల కలెక్టరేట్



**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**

మల్యాల మండలం రామన్నపేట లో ఆదివారం జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీన తలపెట్టిన ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమన్ని విజయవంతం చేయాలని ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రైతుకు షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ పూర్తి చేయాలని, ఈ ఖరీఫ్ పంటకి సంబందించిన రైతు భరోసా, ఎకరానికి 1,50,000/-రూపాయలు పంట పెట్టుబడి సాయం అందజేయ్యాలని, రైతు పండించే దొడ్డు, సన్నరకం, అనే తేడా లేకుండా ప్రతి రకం వడ్లకి క్వింటాలకి 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేలా ప్రతి గ్రామం నుండి ప్రతి రైతు తరలివచ్చి రైతు ధర్నాని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పన్నాల తిరుపతి రెడ్డి, బందేల మల్లయ్య, మోహన్ రెడ్డి,కర్ణకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గడ్డం మల్లారెడ్డి, సాగర్ రావు, తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ఎరుకల కుటుంబాలకు “ప్రభుత్వ భూమి కేటాయించాలి”




వరంగల్, సెప్టెంబర్ 29 (మన సాక్షి గొంతుక):

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం తో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నాయకులు సభ్యులు ఆదివారం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు లోకని రాజు మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గంలో చాలా కుటుంబాలు ఉపాధి అవకాశాలు లేక మరియు పందులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఎటువంటి ప్రభుత్వ సహాయ సహకారం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇతర గిరిజనులకు ఉన్నట్టుగా వ్యవసాయ భూముల గాని మరియు ఉద్యోగాలలో రాజకీయాలలో సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెంద లేక పోతున్నామని గుర్తు చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆదివాసి ఎరుకల కుటుంబాలు ఉపాధి అవకాశాలు లేక అత్యధిక ఎరుకల కుటుంబాలు హైదరాబాద్ కు వలసపోయి ఆకుకూరలు అమ్ముకుంటూ.. కూలినాలి చేసుకుంటూ.. జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వంలో కులవృత్తి అయిన పందులను పెంచుకోకుండా మున్సిపాలిటీ సిబ్బందితో పందులను ఇతర రాష్ట్రాలకు పట్టించి అమ్ముకున్న పరిస్థితి గత ప్రభుత్వము చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గుర్తించి పందులపై ఆధారపడి జీవించే ఆదివాసి ఎరుకల కుటుంబాలకు ప్రభుత్వ భూములు కేటాయించాలని కోరడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కలెక్టర్ తో మాట్లాడి నర్సంపేట నియోజకవర్గం లో పందులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసి ఎరుకల కుటుంబాలకు ఒక్కొక్క మండలానికి రెండు నుంచి ఐదు ఎకారాల ప్రభుత్వ భూమిని కేటాయించి ఊరికి దూరంగా శాస్త్రీయ పద్ధతిలో పందులను పెంచుకోవడానికి కలెక్టర్ తో మాట్లాడి భూములు మరియు లోన్లు ఇప్పిచ్చే విధంగా ఆదివాసి ఎరుకల కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చినందుకు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ తరపున ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జి రాయపురం రాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లకొండ ప్రభాకర్, సంగె%శీ% మండల అధ్యక్షుడు పల్లకొండ బిక్షపతి, సొసైటీ అధ్యక్షుడు రాయపురం సాంబశివ, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, జిల్లా అధ్యక్షుడు పులిచేరు చిన్న సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భూనాద్రి రంజిత్, ఉపాధ్యక్షుడు పోలిచేరి చంద్రయ్య, హాసన్ పర్తి మండల అధ్యక్షుడు మానుపాటి సురేందర్, మండల ప్రధాన కార్యదర్శి మానుపాటి విజేందర్, ఉపాధ్యక్షుడు మేరగుత్తి రఘు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి.

## ఏఐఎస్ఎఫ్.ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు.



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని కోరారు ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్.విప్లవవీరుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహంలో శనివారం ఏఐఎస్ఎఫ్.షాద్ నగర్ అధ్యక్షులు విజయ చారి,డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ,,భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్.విద్యార్థులు ప్రకాష్,హర్షిత,నందిని,శ్రావణి,పద్మ,పూజ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు “దొడ్డి కొమరయ్య చరిత్రతో సినిమా”



వరంగల్, సెప్టెంబర్ 29 (మన సాక్షి గొంతుక):

తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా దొడ్డి కొమురయ్య సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా.. సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు. ఆదివారం హన్మకొండలోని డాక్టర్ జగదీష్ బాబు హాస్పిటల్ లో హనుమకొండ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం సినిమాలో నటించేందుకు గాను నటీనటులను, డ్యాన్సర్లను, గాయకులను ఎంపిక చేసే ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ.. తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ప్రతీ జిల్లా నుండి 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో భాగంగా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణం హనుమకొండ జిల్లా కమిటీ సహ నిర్మాతల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చరిత్రను సమాజానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటి జిల్లా చైర్పర్సన్ గా సాగంటి మంజులను దర్శకుడు సేనాపతి నియమించారు. అనంతరం సాగంటి మంజుల మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని, అన్ని కులాల సహజతత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కో చైర్మన్ ధరావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ.. అన్ని కులాలు, మతాలను ఏకతాటిపైకి తెచ్చి దొడ్డి కొమరయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర అన్నారు. ఈ సందర్భంగా సినిమా నిర్మాణానికి గాను సహ నిర్మాతలుగా మండలోజు కృష్ణమూర్తి, కురిమిళ్ళ శ్రీదేవి, సాయిబాబా చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రంగు రఘుపతి నేత, కో-కన్వీనర్ రావుల సురేష్, శ్రీమన్నారాయణ, రహి మున్నిసా బేగం, వరంగల్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ టిఎన్ స్వామి, జిల్లా కన్వీనర్ కె సదానందం, డాక్టర్ ఎం బ్రహ్మయ్య, కో-కన్వీనర్ వి వెంకటస్వామి, శ్రీ లక్ష్మీ చౌదరి, సునీల్ గుండాల, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య సినిమాలో నటించేందుకు గాను నటీ నటులను ఎంపిక చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**సెప్టెంబర్ 29 మన సాక్షి గొంతుక**

ఆత్మకూర్(యమ్) మండలం రహీంఖాన్ పేట గ్రామంలో ముత్యాల కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది,ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు,కర్రే అయిలయ్య సినీయర్ నాయకులు కప్పే వెంకన్న,నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్,గురుకు యాదగిరి,నాయకులు,దుంప సతీష్,టి సత్తయ్య,బీమగాని వెంకటేష్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు,

# దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గుండెబోయిన రాములు ముదిరాజ్

## నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన వెలుగు రవి ముదిరాజ్.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:**

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన రాములు ముదిరాజ్ నియామకం పట్ల తెలంగాణ ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గుండెబోయిన రాములు ముదిరాజ్ నియామకం పట్ల మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి,నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి,నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి,మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డికి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డికి నల్గొండ జిల్లా ముదిరాజ్ మహాసభ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించబడిన గుండెబోయిన రాములు ముదిరాజ్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మాజీ మంత్రి జానారెడ్డిని మర్యాదపూర్వకంగా

# కలిసిన తగుళ్ల సర్వయ్య యాదవ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:**



దేవరకొండ వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ ఆదివారం నాగార్జునసాగర్ లోని మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జానారెడ్డి తగుళ్ల సర్వయ్య యాదవ్ ను శాలువాతో సన్మానించారు.అనంతరం సర్వయ్య యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించినందుకు మాజీ మంత్రి జానారెడ్డికి,ఎంపీ రఘువీర్ రెడ్డికి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జాల చిన్న సత్తయ్య యాదవ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, కూరాకుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శ్రీ.బానోత్ శంకర్ నాయక్ తండ్రిగారైన కి.శే.బానోత్ కేవ్లా నాయక్ గారి దశదినకర్మ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామా:**



# హాస్టల్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-జుమ్మిడి గోపాల్ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.**



**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 29. (చెన్నూర్)**

రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, కాస్మొటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచాలి. అదేవిధంగా సకాలంలో బిల్లులు రాకపోవడంతో విద్యార్థులకు భోజనం సరిగ్గా పెట్టడం లేదన్నారు. బిల్లులు రాకపోవడం వలన వార్డెన్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వచ్చేది చలికాలం కాబట్టి విద్యార్థులకు బేడ్షీట్స్, దుప్పట్లు, సకాలంలో ఇవ్వాలని అన్నారు. ఇట్టి హాస్టళ్లలో బడుగు బలహీన, పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ

**కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేట మండలం కే సి రెడ్డి పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ 4వ గ్రామ శాఖా మహాసభల సందర్భంగా అహల్య జెండా ఆవిష్కరణ చేశారు,అనంతరం జరిగిన శాఖ మహాసభ కు ఇమ్మడి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఇర్రీ అహల్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేసే సిపిఎం పార్టీని కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని అన్నారు,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల ప్రజల హక్కులను హరించి వేస్తుందని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయిందని ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పేదల పొట్టగొట్టే విధంగా ఉన్నాయని అన్నారు, దేశంలో మహిళలపై రోజురోజుకు విపరీతమైన లైంగిక దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య ,ఎడబోయిన రవీందర్ రెడ్డి ,ఇమ్మడి గాల్ రెడ్డి ,ఏళ్ల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింలు, లక్ష్మణ్, తుడుం మధు ,అనిత తదితరులు పాల్గొన్నారు, అనంతరంకేసిరెడ్డిపల్లి నూతన కార్యదర్శిగా బైరగోని బలరాములు బచ్చన్నపేట కార్యదర్శిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# శ్రీ విజయ దుర్గా మాత పండుగ తేదీలు ఖరారు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పట్టణంలోని బతుకమ్మ కుంట ప్రాంగణంలో ఉన్న విజయదుర్గా మాత పండగలను నిర్వహణ కోసం ఆలయ ప్రాంగణంలో ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పట్టణంలోని వివిధ సామాజిక వర్గాల పెద్దలు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు,వివిధ వ్యాపార వర్గాల పెద్దలు,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.పండగ నిర్వాహన విషయమై పురోహితులు చేసిన సూచన మేరకు గతంలో అమ్మవారి గుడికి ఎదురుగా నిర్మాణం చేసిన శివాలయం అక్కడి నుండి ఆలయ ప్రాంగణంలోని వాయువ్యం దిశలో పునర్ నిర్మాణం చేపట్టాలని పురోహితులు చేసిన సూచనలను పాటిస్తూ ప్రహరీ గోడకు నిర్మాణం భూమి పూజ చేయడం జరిగింది.ముందుగా బాల ఆలయ నిర్మాణం చేపట్టి శివాలయం లో ఉన్న స్వామి గారల విగ్రహాలను బాల ఆలయంలోకి తరలించాలని తర్వాత శివాలయ నిర్మాణం చేపట్టాలని పురోహితులు సూచించారు.పురోహితులు చేసిన సూచనలు పరిగణలోకి తీసుకొని కార్యచరణ వెంటనే రిపొందించి ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు పెద్దలు చేసిన సూచన మేరకు సోమవారం ఉదయం నుండి బాలాలయ నిర్మాణం చేపట్టాలని కోసంనిర్ణయించారు.అలాగే అమ్మవారి పండుగలను అక్టోబర్ 15,16,17. తేదీలలో నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించనైనది.ఈ కార్యక్రమానికి దుర్గామాత ఆలయ అధ్యక్షులు పిట్టల సత్యం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య,డా.చంద్రగిరి రాజమౌళి,డా.లక్ష్మీనారాయణ నాయక్,కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత,గాదెపాక రామ్ చందర్, మారబోయిన పాండు,బోట్ల శ్రీనివాస్, మల్లిగారి చంద్రకళ రాజు,. కర్రే. శ్రీనివాస్,జూకంటి శ్రీశైలం, మంత్రి సుమా శ్రీశైలం,గుర్రం నాగరాజు,వివిధ కుల సంఘాల పెద్దలు బాల్దే మల్లేశం,కానుగంటి శేఖర్,ఊడుగుల కిష్టయ్య,పిట్టల కుమార్,బండ యాదగిరి రెడ్డి,కీర్తి నర్సయ్య,నల్గొండ మహేందర్, పాముకుట్ల మధు గౌడ్,కడింగుల రామచందర్,ఉల్లెంగుల నరసయ్య,రామగిరి శ్రవణ్,నా రోజు రామేశ్వర చారి,మల్లిగారి మధు, కొణిదెల పోచయ్య,నీల యాదగిరి. మేడ శ్రీనివాస్,అజ్మీర్ స్వామి నాయక్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధం పాటించాలి..

**మద్యం బాటిల్లు పట్టుకొని పగలగొట్టిన మహిళలు.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలందరూ మహిళలు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని గత కొద్ది రోజుల క్రితం నుండి జిల్లా కలెక్టర్లకు మరియు మండల అధికారులకు, మద్యపానం నిషేధం చేయాలని మహిళలు వివిధ అధికారులను కలిసి వినతి పత్రం అందించారు,మద్యానికి బానిసై గ్రామంలో కొన్ని కుటుంబాలురోడ్డున పడ్డాయి, కష్టపడి సంపాదించిదంతా తాగుడుకే ఖర్చు చేస్తున్నారు. కుటుంబాలను పట్టించుకోలేదు. దీంతో విసిగిపోయిన గ్రామప్రజలు, గ్రామం బాగుపడాలంటే మద్యపాన నిషేధమొక్కటే మార్గమని నిర్ణయించుకున్నారు, కానీ కొంతమంది మద్యం అమ్ముతుండడంతో గ్రామ మహిళలు ఏకమై వారి మద్యాన్ని పట్టుకొని రోడ్డుపై పగలగొట్టి వారి నిరసన వ్యక్తం చేశారు ఇలాంటి వారు మళ్లీ అమ్మితే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన గ్రామ మాజీ సర్పంచ్ బైరినర్సవ్వ, బాలమల్లు, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**సామాజికసేవకర్తకోడూరుశివకుమార్ గౌడ్..**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం..**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికొన్నే గ్రామంలో వేముల సురేష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను5000 ఐదువేలరూపాయలుఆర్థిక సాయం అందించారు అనంతరం, కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, కలకుంట్ల స్వామి, కోల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక
సోమవారం 30 సెప్టెంబర్2024

## మా ప్రాంతంలోని చెరువులు నింపకుండా ఇతర

# ప్రాంతాలకు తరలిస్తే ఊర్కోనేది లేదు.

### సర్పంచుల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**

తపాస్పల్లి రిజర్వాయర్ ప్రతిపాధిత ఆయకట్టు పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని పంపింగ్ చేయడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని బి ఆర్ ఎస్ నాయకులు,రైతులు తెలిపారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలలోని చెరువులను గతంలో విధంగా నింపాలన్నారు. చేర్యాల ప్రాంత ప్రయోజనాల కోసం నిర్మించిన తపాస్పల్లి రిజర్వాయర్ ఇక్కడి రైతులకు ఉపయోగపడ్డ తర్వాత ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లితే బాగుంటుందని, సకాలంలో వర్షాలు లేక ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల అధికారలు తక్షణమే స్పందించి చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్, కృష్ణంరాజు,నరెడ్ల బాల్ రెడ్డి,కొప్పురపుశ్రీనివాస్రెడ్డి,రాజనర్సు,మధుప్రసాద్,స్వామి, మూసిని రాజు , ప్రతాప్రెడ్డి,సిద్దిరాంరెడ్డి,ఉపేందర్రెడ్డి,నరేందర్ , షబ్బీర్, జావేద్,అజీమ్,ఫిరోజ్ మరియు రైతులు కోరుతున్నారు.

# చరవాణి లో డిసిసి అధ్యక్షుడి పరామర్శ

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పస్తం పోచయ్య భార్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందదంతో జనగామ డిసిసి ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య పిన్నింటి బాపు రెడ్డి, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి మృతురాలికి నివాళులు అర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. డిసిసి ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి, వారికి మనో ధైర్యాన్నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రపు బాల్ రాజు, మండల యూత్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్,సూత్రమే రమేష్, జార్జ్, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, వెంకటేశ్వర్లు, అల్వాల ఉప్పలయ్య, కర్రే రవి తదితరులు పాల్గొన్నారు.

